

టి-సాట్ టైమ్స్
E-Magazine from T-SAT NETWORK




ఫిబ్రవరి 2026
Vol. VIII, Issue 12









SCERT | Improvement of results in SSC Exams 2026 - Live sessions














టి-సాట్ అందిస్తున్న ఉద్యోగ సమాచారంతో..




టి-సాట్ గతవారం ప్రసార విశేషాలు మళ్ళీ మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT టైమ్స్
E-Magazine from T-SAT NETWORK



TSAT.TV
FEBRUARY 2026
Vol. VIII, Issue 12
http:softnet.telangana.gov.in

## ఇ-మ్యాగజైన్



చిత్తడి నేలలు శాశ్వతంగా లేదా కాలానుగుణంగా నీటితో నిండిన భూభాగాలు. ఇందులో చేపల చెరువులు, వరిమెట్టలు, ఉప్పుపాత్రలు మానవ నిర్మితాలు. చెరువులు, సరస్సులు, నదులు, ఉప్పునీటి నేలలు, నదీముఖద్వారాలు, మడ అడవులు, మడుగులు, పగడపు దిబ్బలు సహజమైనవి. కాగా కాలుష్యం, అతిగా చేపలు పట్టడం, వాతావరణ మార్పులతో చిత్తడి నేలలు హరించుకుపోతున్నాయి. భూగోళం మంచినీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఇది ప్రజలకు, పర్యావరణానికి ప్రమాదకరం. మనం ప్రకృతిని పునరుద్ధరించగలిగే దానికంటే ఎక్కువ నీటినే తీసుకుంటున్నాం. నీలి ప్రదేశాలు పచ్చని ప్రదేశాల కంటే సమర్థవంతంగా భూగోళం శ్రేయస్సును పెంపొందిస్తాయి. ఇవి జంతువులకు సహజ ఆవాసాలు, మనకు మంచినీటి లభ్యతను కల్పిస్తాయి కాబట్టి జీవవైవిధ్యం నెలకొల్పడానికైనా చిత్తడి నేలలను రక్షించక తప్పదు. జీవ మనుగడలో అలాగే ప్రపంచ శ్రేయస్సులో ఇవి వారధిలా పెనవేసుకుని ఉన్నాయి. అందుకే సుస్థిరమైన అభివృద్ధి సాధించడంలో దోహదపడేందుకు మనం చిత్తడి నేలలు, వాటి వనరులను పునరుద్ధరణ చేయవలసిన అవసరం ఎంతో ఉంది. మానవాళి మనుగడకు మేలు చేసే వీటి ప్రాముఖ్యతను గుర్తించి ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 2న ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని ప్రపంచమంతా జరుపుకుంటున్నాం. మరి మన సహకారం కూడా అందిద్దామా?

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- పదవ తరగతి పరీక్షలపై విషయ నిపుణుల మార్గదర్శకత్వం
- సమగ్ర శిక్ష: పాఠశాల విద్యా శాఖ విద్యాభివృద్ధి కార్యక్రమాలు
- టిజి ఎడ్సెట్ 2026 పోటీ పరీక్షలపై గైడెన్స్ కార్యక్రమాలు
- ఎప్‌సెట్ - 2026: టి-సాట్ సమగ్ర అవగాహన తరగతులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: టి-సాట్ శిక్షణ
- ఎస్సెస్సీ పోలీస్ కానిస్టేబుల్ జిడి పరీక్షలపై గైడెన్స్ క్లాసులు
- కరంట్ అఫైర్స్: డిశంబర్ 2025 జాతీయ అంశాలు
- దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం
- ఆరోగ్యమిత్ర: ఊబకాయం – నూతన చికిత్సలు
- మనోమిత్ర: చదువులో విద్యార్థులు ఏకాగ్రతను ఎలా పెంచాలి?
- రైతుమిత్ర :యాసంగి వరిలో అధిక దిగుబడులు – యాజమాన్య పద్ధతులు
- టి-సాట్ నెట్వర్క్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాలు


### పదవ తరగతి పరీక్షలపై విషయ నిపుణుల మార్గదర్శకత్వం



తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ 2026 మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు జరగబోయే ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే 10వ తరగతి విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా మార్గదర్శకత్వం కల్పించేందుకు టి-సాట్ వేదికగా ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలను ప్రసారం చేసింది. ఎస్‌సిఈఆర్‌టి ఆధ్వర్యంలో జరిగే పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు తమ ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో రాణించడానికి, ఆత్మవిశ్వాసంతో సంసిద్ధులయ్యేలా విలువైన సమాచారంతో పాటు చిట్కాలు, సలహాలు, సూచనలు అందించడం జరిగింది. ఈ నేపథ్యంలో మూడు, నాలుగు, ఐదు తేదీలలో పాఠ్యాంశ నిపుణుల ఆధ్వర్యంలో ఉదయం 9.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అవగాహన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి. మూడవ తేదీన ఫిజిక్స్, బయాలజీ, ఇంగ్లీష్, హిందీ సబ్జెక్టులపైన, నాల్గవ తేదీన గణితం, తెలుగు, సాంఘికశాస్త్రం, ఉర్దూ సబ్జెక్టులపైన, ఐదవ తేదీన ప్రత్యేకంగా ఉర్దూ మాధ్యమం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వీలుగా మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, బయాలజీ అండ్ సోషల్ స్టడీస్ సబ్జెక్టులపై విషయ నిపుణులు పరీక్షలకు ఎలా సంసిద్ధులవాలో విపులంగా వివరించారు.

### SCERT

తెలంగాణ పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రసారం అవుతున్న సంగతి తెలిసిందే. సమగ్ర శిక్ష, రాష్ట్ర విద్య పరిశోధన...

Continued on page 02

### TG EAPCET

జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్-2026 పరీక్షలు మే...

Continued on page 04

### GENREAL STUDIES

ఉద్యోగ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకున్నఅభ్యర్థులందరూ పోటీ పరీక్షలకు హాజరయే ముందు సిలబస్ ఆధారంగా చదవక తప్పదు. పోటీ పరీక్షలలో ఎలాంటి ప్రశ్నలు...

Continued on Page 05

### AROGYAMITHRA

జన్యు కారణాలు, పర్యావరణ కారకాలు, జీవనశైలి వంటివి ఊబకాయానికి ప్రధాన కారణాలని కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ రవి శంకర్ ఎరుకులపాటి అన్నారు....

Continued on page 12

### RAITHUMITHRA

యాసంగి వరిలో మంచి దిగుబడి పొందాలంటే పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. బి. సతీష్ చంద్ర తెలియజేశారు. ఈ వారం టి-సాట్ నెట్వ...

Continued on page 13

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| |
|---|
| SCERT \| Improvement of results in SSC Exams 2026 \| Day 1 \| T-SAT LIVE |
| SCERT \| Improvement of results in SSC Exams 2026 \| Day 2 \| T-SAT LIVE |
| SCERT \| Improvement of results in SSC Exams 2026 \| Day 3 \| T-SAT LIVE |

## సమగ్ర శిక్ష: పాఠశాల విద్యా శాఖ విద్యాభివృద్ధి కార్యక్రమాలు



తెలంగాణ పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో టి-సాట్ వేదికగా విద్యా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రసారం అవుతున్న సంగతి తెలిసిందే. సమగ్ర శిక్ష, రాష్ట్ర విద్య పరిశోధన మరియు శిక్షణా సంస్థ, పాఠశాల విద్యా శాఖ, అలాగే తెలంగాణలోని వివిధ సంస్థల ప్రతినిధులు తమ విలువైన అనుభవాలను వ్యక్తం చేస్తూ పిల్లల విద్యా నైపుణ్యాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఫిబ్రవరి రెండవ తేదీన జరిగిన కార్యక్రమంలో ఏడవ తరగతికి చెందిన జనరల్ సైన్స్ సబ్జెక్టును విషయ నిపుణులు ఎలా బోధించాలి, విద్యార్థులు గ్రహించవలసిన విషయాలేమిటి మొదలైనవి చర్చించారు. ఆరవ తేదీ కార్యక్రమంలో ఎనిమిదవ తరగతికి చెందిన తెలుగు పాఠ్యాంశాలలో విషయాలను విద్యార్థులు ఎలా అర్థం చేసుకోవాలి, అందులో గ్రహించవలసిన విషయాలేమిటో వివరిస్తూ పాఠాలను బోధించే విషయ నిపుణులు చేయవలసిన కర్తవ్యాలను విపులంగా వివరించడం జరిగింది.

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 02

- ప్రపంచ తడి భూముల దినోత్సవం
- ప్రముఖ బ్రిటీషు తత్త్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్ మరణం – 1970
- కొండా వెంకటప్పయ్య (భారత స్వాతంత్ర్య సమరయోధుడు) జయంతి – 1866
- ఒంగోలు జిల్లా ఏర్పాటయింది. తరువాత దీని పేరును ప్రకాశం జిల్లా గా మార్చారు – 1971
- భారత స్వాతంత్ర్య సమరయోధుడు మోటూరి సత్యనారాయణ జయంతి – 1902
- తెలుగు సినిమా నిర్మాత, రచయిత అట్లూరి పుండరీకాక్షయ్య మరణం - 2012

– "విద్య శ్రేయస్సును కోరుకునే ఒక ఆభరణం మరియు ఆపదలను తొలగించేది" – అరిస్టాటిల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## టిజి ఎడ్సెట్ 2026 పోటీ పరీక్షలపై గైడెన్స్ కార్యక్రమాలు



తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో జరగబోయే టిజి ఎడ్సెట్ 2026 పరీక్షలు వచ్చే మే నెలలో నిర్వహించబడుతున్నాయి. ఔత్సాహిక అభ్యర్థులు నూటికి నూరు శాతం అర్హత సాధించేలా రూపొందించిన పాఠ్యాంశాలను టి-సాట్ ప్రసారం చేస్తోంది. ప్రసారం చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిపుణ ఛానల్లో రెండు సబ్జెక్టులు, విద్య చానల్లో మూడు సబ్జెక్టులపై నిపుణులు అవగాహన కల్పిస్తున్నారు. నిపుణ ఛానల్లో ప్రధానంగా మ్యాథ్స్ సబ్జెక్టులో నంబర్ సిస్టామ్, కాంప్లెక్స్ నంబర్స్ పాఠాలు, ఫిజిక్స్ లో విజ్ఞానశాస్త్రం-అర్ధం-స్వభావం, ఎలక్ట్రోమ్యాగ్నటిజమ్, యాంత్రిక శాస్త్రం వంటి పాఠాలను నిపుణులు బోధించారు. విద్య ఛానల్లో ప్రసారమైన కార్యక్రమాలలో జనరల్ ఇంగ్లీష్ సబ్జెక్టులో భాగంగా వెర్బ్స్, టెన్సెస్, నౌన్, అంతర్జాతీయ సంబంధాలలో భాగంగా ఇండియా-పాకిస్తాన్, మాల్దీవ్స్, నేపాల్, భూటాను మొదలైన పాఠాలు, కంప్యూటర్ ఎవేర్నెసె లో ఎమ్ ఎస్ ఆఫీస్, పవర్ పాయింట్ డాబేస్ బేసిక్స్, కంప్యూటింగ వంటి పాఠ్యాంశాలను బోధించారు.

| Ed.CET |
| --- |
| TG Ed.CET \| Mathematics – Number System (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| PHYSICS - విజ్ఞానశాస్త్రం - అర్థం, స్వభావం, పరిధి ప్రాముఖ్యం (పార్ట్-1) \| T-SAT |
| TG Ed.CET \| General English – Introduction \| T-SAT |
| TG Ed.CET \| International Relations – India & Neighboring Countries (India & China) \| T-SAT |
| TG Ed.CET \| Computer Awareness – Basics Of Hardware And Software \| T-SAT |
| TG Ed.CET \| Mathematics – Number System (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| PHYSICS - విజ్ఞానశాస్త్రం - అర్థం, స్వభావం, పరిధి ప్రాముఖ్యం (పార్ట్-2) \| T-SAT |
| TG Ed.CET \| General English – Verb (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| International Relations – India - Pakistan Relations \| T-SAT |
| TG Ed.CET \| Computer Awareness : Ms Office – Ms Word \| T-SAT |
| TG Ed.CET \| Mathematics – Number System (Part-3) \| T-SAT |
| TG Ed.CET \| PHYSICS - విజ్ఞానశాస్త్రం - అర్థం, స్వభావం, పరిధి ప్రాముఖ్యం (పార్ట్-3) \| T-SAT |
| TG Ed.CET \| General English – Verb (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| International Relations – India - Bangladesh Relations \| T-SAT |

– "విద్య శ్రేయస్సును కోరుకునే ఒక ఆభరణం మరియు ఆపదలను తొలగించేది" – అరిస్టాటిల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| TG Ed.CET \| Computer Awareness : Ms Office – Ms Excel \| T-SAT |
| TG Ed.CET \| Mathematics – Number System (Part-4) \| T-SAT |
| TG Ed.CET \| Physics – Electromagnetism \| T-SAT |
| TG Ed.CET \| General English – Tenses (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| International Relations: India – Afghanistan Relations, India – Sri Lanka Relations |
| TG Ed.CET \| Computer Awareness: Ms Office – Ms Power Point \| T-SAT |
| TG Ed.CET \| Mathematics – Complex Number \| T-SAT |
| TG Ed.CET \| Physics – Yantrika Shastram : Mechanics (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| General English – Tenses (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| International Relations: India – Maldives |
| TG Ed.CET \| Computer Awareness: Ms Office – Database Basics \| T-SAT |
| TG Ed.CET \| Mathematics – Functions (ప్రమేయాలు) (Part-1) \| T-SAT |
| TG Ed.CET \| Physics : Yantrika Shastram – Mechanics (Part-2) \| T-SAT |
| TG Ed.CET \| General English – Conditional Sentences \| T-SAT |
| TG Ed.CET \| International Relations: India – Nepal, India – Bhutan \| T-SAT |
| TG Ed.CET \| Computer Awareness: Computer Languages - Computing \| T-SAT |


## ఎప్‌సెట్ – 2026: టి–సాట్ సమగ్ర అవగాహన తరగతులు

జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్–2026 పరీక్షలు మే నెలలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టి–సాట్ నెట్వర్క్ విద్యార్థుల సౌలభ్యం కోసం విషయ నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన కార్యక్రమాలు ప్రసారం చేస్తుంది. నిపుణ ఛానల్ లో సాయంత్రం ఏడు నుండి తొమ్మిది గంటల వరకు ప్రసారం చేసిన శిక్షణ కార్యక్రమాలలో మ్యాథమెటిక్స్ 2A లో భాగంగా హైపర్ బోలా, పారాబోలా, డిఫరెన్షియల్ అండ్ లీనియర్ డిఫరెన్షియల్ ఈక్వేషన్స్ పాఠాలు ప్రసారమయ్యాయి. ఫిజిక్స్ లో వెక్టార్స్, కైనమేటిక్స్, ఫ్రిక్షన్ అండ్ న్యూటన్ లా ఆఫ్ మోషన్స్ పాఠాలు నిపుణులు బోధించారు. విద్య ఛానల్ లో మ్యాథ్స్ 1A లో ఫంక్షన్స్, మేట్రిక్స్ పాఠాలను, కెమిస్ట్రీలో సమ్ బేసిక్ కాన్సెప్ట్స్ ఇన్ కెమిస్ట్రీ, ఆటమిక్ స్ట్రక్చర్, పీరియాడిక్ క్లాసిఫికేషన్, అండ్ కెమికల్ బాండింగ్ పాఠాలను నిపుణులు వివరించారు.

– "విద్య శ్రేయస్సును కోరుకునే ఒక ఆభరణం మరియు ఆపదలను తొలగించేది" – అరిస్టాటిల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: టి-సాట్ శిక్షణ




"ఉద్యోగ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకున్నఅభ్యర్థులందరూ పోటీ పరీక్షలకు హాజరయే ముందు సిలబస్ ఆధారంగా చదవక తప్పదు. పోటీ పరీక్షలలో ఎలాంటి ప్రశ్నలు వస్తాయి, ఎలాంటి అంశాలకు ప్రాధాన్యత కల్పించడం జరిగింది మొదలైన సందేహాలు అనేకం పోటీదారులలో ఉత్పన్నం అవుతుంటాయి. మరికొంతమందిలో ఏ పబ్లికేషన్ పుస్తకాలు చదివితే బావుంటుంది, ఎలాంటి టెలివిజన్ కార్యక్రమాలను వీక్షిస్తే ఉద్యోగాలు లభిస్తాయి అనే ఆలోచనలు వస్తూంటాయి. అయితే, వీటన్నింటికి చెక్ పెట్టి అన్నె ఒకే చోట లభ్యమయ్యేలా జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన నిపుణుల ఆధ్వర్యంలో రూపొందించి ప్రసారం చేస్తోంది టి-సాట్ నెట్వర్క్. ప్రతీ రోజు నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారమయ్యే కార్యక్రమాలలో భాగంగ గత వారం కార్యక్రమాలను పరిశీలిద్దాం. ఫిబ్రవరి రెండు నుండి ఎనిమిదవ తేదీ వరకు ప్రసారమైన శిక్షణా తరగతులలో ప్రధానంగా సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆధునిక భారతదేశ చరిత్ర, సామాజిక వెలి, ప్యూర్ మ్యాథ్స్ పాఠ్యాంశాలను నిపుణులు సమగ్రంగా వివరించారు.

| GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS |
|---|
| General Science – Physics – Light (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern) – భారతదేశములో బ్రిటిష్ రాజ్యస్థాపన పరిపాలన (Part-2) \| GS for All CE \| T-SAT |
| World Geography – Oceanography (సముద్ర శాస్త్రం) (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Pure Maths – Permutations and Combinations (Part-3) \| General Studies for All Competitive Exams |
| General Science – Physics – Light (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) – 1857 Revolt (తిరుగుబాటు) \| General Studies for All CE \| T-SAT |
| World Geography – Continents (ఖండాలు) \| General Studies for All C.E \| T-SAT |
| Pure Maths – Probability (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science – Physics – Light (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Indian History (Modern India) – సాంఘిక-మత సంస్కరణోద్యమాలు (పార్ట్-1) \| General Studies for All CE |
| Social Exclusion – కులం – వెలి – బహిష్కరణ (పార్ట్-1) \| General Studies for All Competitive Exams |
| Pure Maths – Probability (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science – Physics – Light (Part-4) \| General Studies for All Competitive Exams \| T-SAT |

"పాఠశాల తన విద్యా లక్ష్యాలను సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే విద్యాప్రణాళిక" – ఆల్బర్ట్ అండ్ ఆల్బర్ట్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

| |
|---|
| Indian History (Modern India) – సాంఘిక-మత సంస్కరణోద్యమాలు (పార్ట్-2) \| General Studies for All CE |
| Social Exclusion – కులం – వెలి – బహిష్కరణ (పార్ట్-2) \| General Studies for All Competitive Exams |
| Pure Maths – Geometry (Part-1) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| Social Exclusion – కులం – వెలి – బహిష్కరణ (పార్ట్-3) \| General Studies for All Competitive Exams |
| Pure Maths – Geometry (Part-2) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |
| General Science – Physics – Electricity (Part-2) \| General Studies for All Competitive Exams \|T-SAT |
| Indian History (Modern India) – Indian National Movement (Part-2) \| General Studies for All CE |
| Social Exclusion – మహిళలు (పార్ట్-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Pure Maths – Geometry (Part-3) \|\| General Studies for All Competitive Exams \|\| T-SAT |

## ఎస్సెస్సీ పోలీస్ కానిస్టేబుల్ జిడి పరీక్షలపై అవగాహన క్లాసులు



స్టాఫ్ సెలెక్షన్ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పోలీస్ కానిస్టేబుల్ జనరల్ డ్యూటీ పోటీ పరీక్షలను అనుసరించి టి-సాట్ అవగాహన కార్యక్రమాలను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. సిలబస్ ఆధారంగా రూపొందించబడిన శిక్షణా తరగతులు ప్రతీ రోజు నిపుణ, విద్య ఛానళ్ళలో ప్రసారమవుతున్నాయి. వాటిల్లో గతవారం తరగతులను పరిశీలిద్దాం. జనరల్ ఇంగ్లీషులో క్లోజ్ టెస్ట్, ఆంటోనిమ్స్, కరెక్ట్లీ స్పెల్ వర్డ్స్, ఫిల్లర్స్, ఇండియన్ ఎకానమీలో ప్లానింగ్, జనరల్ నాలెడ్జ్ లో భాగంగా ఫోక్ అండ్ క్లాసికల్ డ్యాన్సెస్, ఆటమిక్ అండ్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్, అగ్రికల్చర్ రెవల్యూషన్స్ ఇన్ ఇండియా, నేషనల్ పార్క్స్ ఇన్ ఇండియా మొదలైన పాఠాలు ప్రసారం అయినాయి. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో భాగంగా అరిథమెటిక్ – యావరేజెస్. ఏజెస్, రేషియో ప్రొపోర్షన్ వంటి పాఠ్యాంశాలను నిపుణులు బోధించారు. స్టాటిస్టిక్స్ పాఠ్యాంశంలో టైమ్ సిరీస్ అనాలసిస్, ఇండెక్స్ నంబర్స్, శాంప్లింగ్ టెక్నిక్స్ మొదలైన పాఠాలను సమగ్రంగా నిపుణులు బోధించారు.

## STAFF SELECTION COMMISSION

| |
|---|
| SSC GD \| Competitive General English – Close Test (Part-1) \| T-SAT |
| SSC GD \| General Knowledge – Folk & Classical Dances Of India (Part-1) \| T-SAT |
| SSC GD \| Reasoning – Spatial visualization A(Part-2) \| T-SAT |

“విద్యా సంస్థ అంటే సక్రమంగా రూపొందిన విద్యావిధానాల ద్వారా ప్రజల అవసరాలు తీర్చడానికి ఏర్పడిన సామాజిక నిర్మితి” – బోగార్డస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

| |
|---|
| SSC GD \| Statistics – Time Series Analysis (Part-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English – Close Test (Part-2) \| T-SAT |
| SSC GD \| General Knowledge – Folk & Classical Dances Of India (Part-2) \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude : Arithmetic – Averages (PART-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English – Antonyms \| T-SAT |
| SSC GD \| General Knowledge – Agriculture Revolutions In India \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude : Arithmetic – Ages \| T-SAT |
| SSC GD \| Statistics – Index Numbers (Part-1) \| T-SAT |
| SSC GD \| Competitive General English – Correctly Spelt Words \| T-SAT |
| SSC GD \| General Knowledge – National Parks Of India \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude : Arithmetic – Ratio Proportion (Part-1) \| T-SAT |
| SSC GD \| Statistics – Index Numbers (Part-2) \| T-SAT |
| SSC GD \| Competitive General English – Fillers \| T-SAT |
| SSC GD \| General Knowledge – Census Of India \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude : Arithmetic – Ratio Proportion (Part-2) \| T-SAT |
| SSC GD \| Statistics – Sampling Techniques (Part-1) \| T-SAT |
| SSC GD \| Indian Economy – Planning (ప్రణాళికలు) (Part-1) \| T-SAT |
| SSC GD \| General Knowledge – First in India \| T-SAT |
| SSC GD \| Quantitative Aptitude : Arithmetic – Ratio Proportion (Part-3) \| T-SAT |
| SSC GD \| Statistics – Sampling Techniques (Part-2) \| T-SAT |




All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 03

- అచ్చుయంత్రాన్ని రూపొందించిన జోహాన్స్ గుటెన్‌బర్గ్ మరణం – 1468
- ఎలిజబెత్ బ్లాక్వెల్ (యుఎస్ లో మొదటి మహిళా డాక్టర్) పుట్టినరోజు – 1821
- భారతదేశం యొక్క మొట్టమొదటి ఎలక్ట్రిక్ రైలు సర్వీస్ బొంబాయి మరియు కుర్లా మధ్య ప్రారంభమైంది – 1925
- తెలంగాణ సమస్యపై జస్టిస్ శ్రీకృష్ణ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేస్తుంది – 2010
- సి.ఎన్.అన్నదురై మరణం (తమిళనాడు మొదటి ముఖ్యమంత్రి) – 1969
- కె. చక్రవర్తి (సంగీత దర్శకుడు) మరణం – 2002
- భారత రిజర్వ్ బ్యాంకు 23 వ గవర్నర్ రఘురాం రాజన్ పుట్టినరోజు – 1963

## కరంట్ అఫైర్స్: డిశంబర్ 2025 జాతీయ అంశాలు




ప్రపంచంలో జరుగుతున్న రాజకీయ లేదా సామాజిక ఆసక్తి మరియు ప్రాముఖ్యత కలిగిన సంఘటనలు అనేకం జరుగుతూ ఉంటాయి. ఇలాంటి సంఘటనలను విద్యార్థులు, ఉద్యోగార్థులు తెలిసుకోవడం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో కరంట్ అఫైర్స్ శీర్షికన జాతీయ అంశాలను టి-సాట్ నెట్వర్క్ అందించింది ఈ వారం. కార్యక్రమంలోకి వెళ్తే ఇందులో ప్రధానంగా పరమ్ రుద్ర సూపర్ కంప్యూటర్ ఆవిష్కరణ వెనుక ఉన్న లక్ష్యాలు, ఇటీవల అందరూ చర్చించుకుంటున్న ఆరావళి పర్వత శ్రేణుల వార్తలు, గుజరాత్ లోని కచ్ ప్రాంతంలో కనుగున్న శిలాజం వార్మ్ గురించి తెలుసుకోవచ్చు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జలాంతర్గామి సముద్ర మార్గంలో ప్రయాణించడం, సవరించిన ఇంకమ్ టాక్ యాక్ట్ 2025, కేంద్రం ప్రారంభించిన జాతీయ ఆయుధ డేటా బేస్, అటల్ బిహార్ వాజ్ పేయీకి గుర్తుగా ప్రారంభించిన రాష్ట్ర ప్రేరణ స్థల్ విశేషాలను అందించడం జరిగింది. ఇస్రో కక్షలోకి పంపించిన బ్లూ బర్డ్ భారీ సెటిలైట్ ఎందుకు వార్తల్లో నిలిచిందో వివరించారు. ఇంకా ఇలాంటి ఎన్నో విషయాలను టి-సాట్ యాప్, యూట్యూబ్ లలో వీక్షించవచ్చు.

"పాఠశాల తన విద్యా లక్ష్యాలను సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే విద్యాప్రణాళిక" – ఆల్బర్టీ అండ్ ఆల్బర్టీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

## STAFF SELECTION COMMISSION

| |
|---|
| Current Affairs – National Issues (Part-1) (December – 2025) \| T-SAT |
| Current Affairs – National Issues (Part-2) (December – 2025) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 04

- భారత మాజీ క్రికెటర్ పంకజ్ రాయ్ మరణం – 2001
- శ్రీలంక జాతీయ దినం – 1948
- మఖ్దూమ్ మొహియుద్దీన్ (ఉర్దూ కవి) జయంతి – 1908
- ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం
- యు.ఎస్. వ్యోమగామి సునీతా విలియమ్స్ 22 గంటల 27 నిమిషాల అంతరిక్ష నడకలో కొత్త రికార్డు సృష్టించారు – 2007
- కేరళలోని ఎర్నాకులం భారతదేశంలో పూర్తిగా అక్షరాస్యత కలిగిన జిల్లాగా ప్రకటించబడింది – 1990
- పండిట్ భీమ్ సేన్ జోషి జన్మదినం (హిందూస్థానీ క్లాసికల్ గాయకుడు, భారత్ రత్న అవార్డు గ్రహీత) – 1922
- భౌతిక శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్ మరణం – 1974
- భారతీయ కథక్ నాట్య కళాకారుడు బిర్జూ మహరాజ్ జననం – 1938
- తెలుగు సినిమా నటుడు డాక్టర్ రాజశేఖర్ పుట్టినరోజు – 1962
- హిందీ నటి వహీదా రెహమాన్ పుట్టినరోజు – 1938


All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# దేశవ్యాప్త సంస్థలు ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- న్యూఢిల్లీ – ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లో ఇన్సూరెన్స్ మెడికల్ ఆఫీసర్ గ్రేడ్–2 పోస్టులు
- కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ లో వర్క్ మెన్ పోస్టులు
- రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డులో లెవెల్–1 పోస్టులు
- స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో పర్ఫార్మెన్స్ అనలిస్ట్ పోస్టులు
- ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో అప్రెంటిస్ పోస్టులు
- బెంగళూరు–సెంట్రల్ స్కిల్ బోర్డులో సైంటిస్ట్–బి పోస్టులు
- గ్వాలియర్ – ఏబీవీ – ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ పోస్టులు
- హైదరాబాద్ హబ్సిగూడ సీఎస్ఐఆర్–సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులర్ బయాలజీలో గ్రేడ్–2 టెక్నీషియన్ పోస్టులు
- రక్షణ శాఖ పరిధిలో బీఈఎంఎల్ లిమిటెడ్ లో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, జీఎం తదితర పోస్టులు
- నాగపూర్ – విశ్వేశ్వరయ్య నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో లైబ్రేరియన్, సీనియర్ సైంటిఫిక్/టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ ఇంజినీర్, టెక్నికల్ అసిస్టెంట్ తదితర పోస్టులు
- ఖేత్రి – హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ లో చార్జ్ మ్యాన్, ఎలక్ట్రీషియన్ తదితర పోస్టులు
- ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ లో అసోసియేట్ సైంటిస్ట్, ఫార్మసిస్ట్, సైంటిఫిక్ అసిస్టెంట్, డ్రైవర్ తదితర పోస్టులు
- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ పోస్టులు
- తపాలాశాఖలో వివిధ పోస్టల్ సర్కిళ్లలో గ్రామీణ డాక్ సేవకస్, బ్రాంచ్ పోస్టు మాస్టర్, అసిస్టెంట్ బ్రాంచు పోస్టు మాస్టర్ తదితర పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో మేనేజర్, సీనియర్ మేనేజర్, ఆఫీసర్, ఇంజినీర్ పోస్టులు
- భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ లో సీనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు
- సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ ఇంజినీర్/టెక్నీషియన్ పోస్టులు
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో గ్రూప్ – ఎ, బి (IAS, IPS, IFS, IRS) పోస్టులు



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

Continuation...

## ప్రవేశాలు:

- ఐఐటీ మద్రాస్ – ఐఐటీ సమ్మర్ ఫెలో షిప్ ప్రోగ్రామ్ – 2026లో ఇంజినీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, హ్యుమానిటీస్ విభాగాల్లో ప్రవేశాలు
- తెలంగాణ రాష్ట్రం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం – దూరవిద్యా కేంద్రంలో పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికేట్ కోర్సుల్లో ప్రవేశాలు
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ – జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(JEE –Mains)లో సెషన్-2(ఏప్రిల్-2026) ప్రవేశాలు
- తెలంగాణ లా & పీజీ లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోర్సుల్లో ప్రవేశాలు

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 05

- కాశ్మీరీ సంఘీభావ దినం (పాకిస్తాన్ నిర్వహించింది)
- మోడరన్ టైమ్స్ – మొదటి చార్లీ చాప్లిన్ టాకీ చిత్రం విడుదలైంది – 1936
- ప్రముఖ రచయిత, ప్రజా ఉద్యమనేత వట్టికోట ఆళ్వారుస్వామి మరణం – 1961
- బుర్రకథ పితామహుడుగా పేరొందిన షేక్ నాజర్ జననం – 1920
- ఆంధ్ర ప్రజా నాట్య మండలి వ్యవస్థాపకుడు గరికపాటి రాజారావు జననం – 1915
- భారతీయ సినిమా నటుడు అభిషేక్ బచ్చన్ పుట్టినరోజు – 1976
- ఆధ్యాత్మిక యోగి మహర్షి మహేశ్ యోగి మరణం – 2008

"తత్త్వశాస్త్రం విద్యకు సంబంధించిన సాధారణ సిద్ధాంతం" – జాన్ డ్యూయీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఆరోగ్యమిత్ర: ఊబకాయం – నూతన చికిత్సలు



జన్యు కారణాలు, పర్యావరణ కారకాలు, జీవనశైలి వంటివి ఊబకాయానికి ప్రధాన కారణాలని కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ రవి శంకర్ ఎరుకులపాటి అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో ఊబకాయం-నూతన చికిత్సలు అనే అంశంపై మాట్లాడుతూ సరైన జీవనశైలిని కొనసాగిస్తే జన్యుపరమైన కారకాల నుండి సంభవించే ఊబకాయాన్ని కొంతవరకైనా తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. జెనెటిక్ కారణాల వలన తక్కువ తింటున్నా బరువు పెరిగే అవకాశం ఉందని, హార్మోన్లు కూడా స్థూలకాయానికి దారి తీస్తాయని అన్నారు. సమయపాలన లేని నిద్ర వలన ఆహారం మితంగా తీసుకున్నా కూడా ఊబకాయం వచ్చే అవకాశాలు ఉన్నాయని డాక్టర్ రవి శంకర్ పేర్కొన్నారు. స్థూలకాయంతో షుగర్, గుండెజబ్బులు, ఫ్యాటీ లివర్, క్యాన్సర్ రావచ్చన్నారు. ఉద్యోగ నిర్వహణ, మానసిక ఒత్తిడుల వలన కూడా ఊబకాయం వచ్చే అవకాశం ఉందని అంటూ ఒత్తిడులను సానుకూల దృక్పథంతో అధిగమించేందుకు ప్రయత్నం చేయాలని అన్నారు.

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 06

- న్యూజిలాండ్ జాతీయ దినోత్సవం
- ఆడ జననేంద్రియ మ్యుటిలేషన్ కు అంతర్జాతీయ జీరో టాలరెన్స్ డే
- ప్రముఖ చిత్రకారుడు దామెర్ల రామారావు మరణించాడు – 1925
- ఆక్సిజన్ ను కనుగొన్న జోసెఫ్ ప్రీస్ట్లీ మరణం – 1804
- భారతీయ స్వాతంత్ర సమర యోధుడు మరియు భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు మోతీలాల్ నెహ్రూ మరణం – 1931
- అమెరికా దేశ 40 వ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ జననం – 1911
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మొట్ట మొదటి మహిళా స్పీకర్ కె. ప్రతిభా భారతి పుట్టినరోజు – 1956

## మనోమిత్ర: చదువులో విద్యార్థులు ఏకాగ్రతను ఎలా పెంచాలి?

ఏకాగ్రత తగ్గిందనేది ఎగ్జామ్స్ సమయంలో గుర్తించడం కంటే మొదటినుంచే గమనించగలిగితే సమస్యను అధిగమించవచ్చని సైకాలజిస్ట్ డా. సునీతా ప్రసాద్ అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం "చదువులో విద్యార్థులు ఏకాగ్రతను ఎలా పెంచాలి?" అనే అంశంపై సైకాలజిస్ట్ మాట్లాడుతూ ఎగ్జామ్స్ పైన కంటే తల్లిదండ్రులు, టీచర్స్ ఏమంటారోననే భయాందోళనలే విద్యార్థులలో అధికమని పేర్కొన్నారు. ఏకాగ్రత తగ్గిన పిల్లల్లో మనం ఏడు రకాలైన ప్రవర్తనలను గమనించవచ్చని అన్నారు. మానసిక సమస్యలు, పెరిగిన వాతావరణం, పరిసరాల ప్రభావం ఏకాగ్రత లోపాలకు కారణాలుగా చెప్పవచ్చని అన్నారు. ఉమ్మడి కుటుంబాలున్నప్పుడు భావోద్వేగాలను నియంత్రించడం సాధ్యమయ్యేదని, ప్రస్తుతం చిన్న కుటుంబాలు, బిజీ జీవితాలకు అలవాటవడంతో ఏకాగ్రత లోపించడం జరుగుతోందన్నారు. మానసిక సమస్యలను గుర్తించినప్పుడు తప్పనిసరిగా డాక్టర్లను, సైకాలజిస్ట్స్ ను సంప్రదించి నివారణాత్మక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.




"తత్త్వశాస్త్ర క్రియాశీల పార్శ్వమే విద్య" – రాస్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 07

- ప్రసిద్ధ రచయిత వేటూరి ప్రభాకరశాస్త్రి జననం – 1888
- ప్రసిద్ధ ఆంగ్ల నవలా రచయిత చార్లెస్ డికెన్స్ జననం – 1912
- న్యూఢిల్లీ లో జరిగిన రెండో టెస్టులో పాకిస్థాన్‌పై ఇన్నింగ్స్‌లో భారత లెగ్ స్పిన్నర్ అనిల్ కుంబ్లే 10 వికెట్లు పడగొట్టాడు – 1999
- గులాబీ రోజు
- కింగ్ హుస్సేన్ (జోర్డాన్) మరణ వార్షికోత్సవం – 1999
- ప్రముఖ ఆంగ్ల గణిత శాస్త్రవేత్త జి. హెచ్. హార్డీ పుట్టినరోజు – 1877

### రైతుమిత్ర: యాసంగి వరిలో అధిక దిగుబడులు – యాజమాన్య పద్ధతులు

యాసంగి వరిలో మంచి దిగుబడి పొందాలంటే పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డా. బి. సతీష్ చంద్ర తెలియజేశారు. ఈ వారం టి – సాట్ నెట్వర్క్ నిర్వహించిన వ్యవసాయ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పాల్గొని యాసంగి వరిలో అధిక దిగుబడులకు మేలైన యాజమాన్య పద్ధతులు అనే అంశంపై రైతులకు సలహాలు, సూచనలు అందించారు. అలాగే యాసంగి వరి పంట సాగులో వచ్చే కలుపు, నాటు పద్ధతి, తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, నాట్లు వేసే సమయంలో తీసుకోవలసిన యాజమాన్య జాగ్రత్తల గురించి వివరించారు. అధిక దిగుబడులు రావాలంటే వరి పంటకు అనువైన రసాయన ఎరువులతో పాటు ఏ దశలో పోషక ఎరువులను వినియోగించాలో రైతులకు తెలిపారు.




## చరిత్రలో ఈ రోజు ఫిబ్రవరి 08

- పూర్వ భారత రాష్ట్రపతి డా.జాకీర్ హుస్సేన్ జననం – 1897
- మొట్టమొదట రసాయనిక మూలకాలతో ఆవర్తన పట్టికను ఆవిష్కరించిన ప్రముఖ రసాయన శాస్త్రవేత్త మెండలీఫ్ జననం – 1834
- ప్రఖ్యాతిగాంచిన భారతీయ గజల్ గాయకుడు జగ్జీత్ సింగ్ జననం – 1941
- కె.ఎం.మున్షి మరణం (భారతీయ విద్యా భవన్ వ్యవస్థాపకుడు) – 1971
- గిరీష్ చంద్ర ఘోష్ (నాటక రచయిత) మరణం – 1912
- భారత మాజీ క్రికెట్ కెప్టెన్ ముహమ్మద్ అజహరుద్దీన్ పుట్టినరోజు – 1963

"కృత్యము లేనిదే అభ్యసనము లేదు" – పియాజె

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

ఫిబ్రవరి 9th Rythumithra

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు TG EDCET 2026

06:00AM – 07:00AM

07:00AM – 08:00AM

ఫిబ్రవరి 12th MANO MITHRA

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 13th Aarogya Mithra

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 14th Vyavasayam

04:00PM – 05:00PM

ఫిబ్రవరి 15th Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| ఫిబ్రవరి 10th Horticulture 04:00PM – 05:00PM<br>ఫిబ్రవరి 11th Saagu Chattalu 04:00PM – 05:00PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు VYAVASAYAM SPECIAL<br>05:00AM – 06:00AM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు TG EDCET 2026<br>06:00AM – 07:00AM 07:00AM – 08:00AM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు OSMANIA UNIVERSITY<br>08:30AM – 10:00AM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు CURRENT AFFAIRS<br>01:30PM – 02:00PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు<br>SSC CONSTABLE GD<br>05:00PM – 05:30PM 05:30PM – 06:00PM<br>06:00PM – 06:30PM 06:30PM – 07:00PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు<br>TG EAPCET 2026<br>07:00PM – 08:00PM 08:00PM – 09:00PM | ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు SSC CONSTABLE GD<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM<br>06:00AM – 06:30AM 06:30AM – 07:00AM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు TG EAPCET 2026<br>07:00AM – 08:00AM 08:00AM – 09:00AM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు SIET<br>09:30AM - 10:00AM 10:00AM - 10:30AM<br>12:00PM - 12:30PM 01:30PM - 02:00PM<br>02:00PM - 02:30PM 03:00PM - 03:30PM<br>03:45PM - 04:15PM<br>ఫిబ్రవరి 15th AAROGYAMITHRA 11:00AM - 12:00PM<br>ఫిబ్రవరి 15th MANOMITHRA 12:00PM – 01:00PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు DR. BROAU<br>12:30PM – 01:30PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు CURRENT AFFAIRS<br>03:10PM – 03:35PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>05:00PM – 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు OSMANIA UNIVERSITY<br>10:00PM – 11:30PM<br>ఫిబ్రవరి 09th Spoorthy 07:00PM – 08:00PM<br>ఫిబ్రవరి 09 నుంచి ఫిబ్రవరి 15 వరకు TG EDCET 2026<br>08:00PM – 09:00PM 09:00PM – 10:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Md. Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation; B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe
https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook
https://www.facebook.com/tsatnetwork
Follow us on X
https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store

Sri BODANAPALLY VENUGOPAL REDDY, CEO, T-SAT Network, Department of IT E&C, Government of Telangana State